క్లుప్తంగా

డ్రోన్‌తో పిచికారీపై అవగాహన

గంగాధర నెల్లూరు: డ్రోన్ వినియోగిస్తే వ్యవసాయంలో సమయం, ఖర్చు ఆదా అవుతుందని వ్యవసాయాధికారి వందన అన్నారు. మండలంలోని పెద్దకుంటపల్లెలో గురువారం వరి పంటలో కలుపు నివారణ మందులను డ్రోన్‌తో పిచికారీ చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. క్రిమి సంహారక మందులను తాకకుండా పిచికారీ చేయడంతో రుగ్మతల బారిన పడరని ఆమె చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడికి కుంభాభిషేకం


గంగమ్మ గుడిలో పూజలు చేస్తున్న భక్తులు

తవణంపల్లె: మండలంలోని కర్ణంవాండ్లవూరులో నిర్మించిన గంగమ్మ గుడికి గురువారం కుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి విగ్రహాన్ని స్థాపన చేశారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హరిరెడ్డి అమ్మ వారి పూజల్లో పాల్గొన్నారు.

చిత్తూరులో ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద

చిత్తూరు రూరల్: నగరంలోని కణ్ణన్ కళాశాల మైదానంలో గురువారం వసుంధర మినీ ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. 45 రోజుల పాటు ఎగ్జిబిషన్ చిత్తూరులో కొనసాగుతోందని నిర్వాహకులు మల్లికార్జున తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్టు


పేకాడుతూ పట్టుబడిన నిందితులు

గుడిపాల: పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రామమోహన్ తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని వెప్పాలమానుచేను గ్రామం దగ్గరలోని గుట్టలో పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో పేకాడుతున్న వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో 189 కొత్తపల్లె ఎస్సీ కాలనీకి చెందిన రెడ్డెప్ప(43), మోహన్‌బాబు(28), రాజ(36), గంగాసాగరానికి చెందిన తనికవేలు(32), పిళ్లారికుప్పం గ్రామానికి చెందిన శరవణ(28)ను అరెస్ట్ చేశామన్నారు. వీరి నుంచి 5 ద్విచక్ర వాహనాలతో పాటు రూ.8300 స్వాధీనం చేసుకున్నామన్నారు. వెప్పాలమానుచేను గ్రామానికి గోపి, కొత్తపల్లెకు చెందిన నాగరాజు, కిల్లారిపల్లెకు చెందిన చంద్ర పరారైనట్లు తెలిపారు.

నలుగురి అరెస్టు


నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

తవణంపల్లె: మండలంలోని బాపినాయుడుపల్లె దగ్గర జూదం ఆడుతున్న నలుగురిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ముందస్తు సమాచారంమేరకు బాపినాయుడుపల్లెకు చెందిన సోమశేఖర్(47), బాబు(50), జీవన్‌కుమార్(32), వినాయక(47) బీడు భూమిలో పేకాడుతుండగా అరెస్టు చేసినట్లు వివరించారు. వారినుంచి రూ.7,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

భూమి పూజ

వి.కోట: భక్తాగ్రేసరుడు, శ్రీ కృష్ణుడి కరుణాకటాక్షుడైన కనకదాసు విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం శుభప్రదమని ఎంపీపీ యువరాజు అన్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో మండల కురబ సంఘ అధ్యక్షుడు బాలు ఆధ్వర్యంలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు.

చిత్తూరు: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



చిత్తూరు: సహపంక్తి భోజనం చేస్తున్న మేయర్ అముద, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



సంక్షేమ సారథినే గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- కొనసాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్
- బోర్డులు, జెండాల ఆవిష్కరణ

చిత్తూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని గాయత్రీనగర్, తోటపాళ్యం, కైలాసపురం, గిరింపేట డివిజన్లలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తొలుత సచివాలయాల్లో సంక్షేమ లబ్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డులను, కూడళ్లలో వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. 4 డివిజన్లలో రూ.80 కోట్ల వరకు సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఖర్చు చేసిందన్నారు. అనంతరం దుర్గనగర్‌కాలనీలో స్థానికులతో కలిసి భోజనం చేసి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర పార్టీ అధ్యక్షుడు జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, నగర సచివాలయ కన్వీనర్ రాంగణేష్, కిరణ్‌తోపాటు నాయకులు నారాయణ, శేఖర్, శరవణ, సంతోష్, మధుసుందరి, అన్నామలై, మణి, జైకుమార్, రమేష్, నితీష్, మునిరత్నం, సీతాపతి పాల్గొన్నారు.

మరోసారి గెలిపించుకుందాం

తవణంపల్లె: సంక్షేమ పథకాల సారథి జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకుందామని మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పుణ్యసముద్రం సచివాలయంలోని గురువారం వైఎస్సార్ చిత్ర పటానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. తర్వాత మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను వలంటీర్లకు, గృహసారథులకు అందజేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు మేలు చేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు హరిరెడ్డి, ఎంపీటీసీ డేవిడ్, పార్టీ నాయకులు రమణారెడ్డి, కిషోర్ రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుకుమార్, ప్రకాష్‌బాబురెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే అజెండా

బంగారుపాళెం: పేదల సంక్షేమమే అజెండాగా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని టేకుమంద గ్రామ సచివాలయంలో గురువారం సాయంత్రం సర్పంచ్ రత్నయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మానస ఆధ్వర్యంలో పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో బ్రోచర్లను అందించి జగనన్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమశేఖర్, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అమరనాథ్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ దుర్గాప్రసాద్, గ్రామ కార్యదర్శి చెంగల్‌రాయులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు

పూతలపట్టు: రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొడుగుచింత పంచాయతీ పరిధిలో గురువారం సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. జగనే మా నమ్మకం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజారత్నంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్ మోహన, ఎంపీడీఓ గౌరి, సింగిల్ విండో అధ్యక్షులు దొరస్వామిరెడ్డి, నాయకులు మణి, ప్రవీణ్, మాసిలామణి, బాబునాయుడు, బాలాజీ, షణ్ముగం, నాగరాజ, నిరంజన్‌రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.






తవణంపల్లె: బోర్డును ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, బంగారుపాళెం: సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, పూతలపట్టు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ఐరాల: మండలంలోని పొలకలలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ పథకాలు అందుతున్నాయనే వాటిపై లబ్ధిదారులకు తెలియజేశారు. ప్రధానమంత్రి మాతృత్వ యోజన, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డులు, కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జలజీవన్ మిషన్ వంటి అంశాలపై లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఏఓ వరలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఐరాల క్రీడాకారుడు


సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైన భరత్

ఐరాల: మండలంలోని గోవిందరెడ్డిపల్లెకు చెందిన క్రీడాకారుడు భరత్ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్ జనార్దన్‌యాదవ్, కార్యదర్శి రమేష్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ దేవ గురువారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రభుత్వ హైస్కూల్ క్రీడామైదానంలో అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీనియర్ మీట్ పోటీల్లో భరత్ సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి 27, 28 తేదీల్లో ఔరంగాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సీనియర్ మీట్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. భరత్ జాతీయ స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తూ, అభినందించారు.

పోలీసు షాపింగ్ కాంప్లెక్సు ప్రారంభం


నూతన భవనంలో పూజలు చేస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిర్మించిన పోలీసు వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్, అవుట్ పోస్టు విభాగాన్ని ఎస్పీ రిషాంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆస్పత్రి వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సును త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఎస్పీ తెలిపారు. దీనిద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీసుల సంక్షేమానికి ఉపయోగిస్తామన్నారు. భవన నిర్మాణానికి కృషి చేసిన ఆర్‌ఐ మధును దుశ్శాలువతో ఎస్పీ అభినందించారు. త్వరలోనే ఇక్కడ పోలీసు అవుట్ పోస్టు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు శ్రీలక్ష్మి, నాగేశ్వరరావు, డీఎస్పీలు శ్రీనివాసమూర్తి, బాబుప్రసాద్, విష్ణు రఘువీర్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కనిగిరి కొండకు త్వరలో తారురోడ్డు


మధుసూదన్‌రెడ్డికి విన్నవిస్తున్న బాబురెడ్డి

పూతలపట్టు: మండలంలోని కనిగిరి కొండకి త్వరలో తారురోడ్డు రానుంది. కనిగిరి కొండకు తారురోడ్డు నిర్మాణానికి అనుమతి కోసం అటవీ, విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డిని వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. భక్తుల సౌకర్యార్థం మేరకు రోడ్డు నిర్మాంచాలని ఆయనకు వినతిని సమర్పించారు. వెంటనే స్పందించిన ఆయన కనిగిరి కొండ తారురోడ్డు నిర్మాణ విషయమై టీటీడీ అధికారులకు తెలియజేశారు. టీటీడీ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలో కనిగిరి కొండకి తారురోడ్డును నిర్మించడానికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుగుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేదాల సారాన్ని తెలిపే పారాయణం


మాట్లాడుతున్న జేఈఓ సదాభార్గవి

తిరుపతి(అలిపిరి): ధర్మప్రచారంలో భాగంగా నాలుగు వేదాల సారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు 2024 ఫిబ్రవరి మొదటి వారంలో సహస్రపురుష వేదస్వస్తి చతుర్వేద పారాయణం నిర్వహిస్తామని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈఓ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. దీనిపై తిరుపతిలోని పరిపాలన భవనంలో గురువారం అధికారులతో జేఈఓ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకక్షేమం కోసం ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు, ఆరోగ్యం, అభ్యుదయం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని, ఇందుకోసం టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ పండితులను ఆహ్వానించాలన్నారు. శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలోని స్కీమ్ పారాయణదారులను సైతం భాగస్వాములను చేయాలని కోరారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధేశ్యామ్, సీఏఓ శేషశైలేంద్ర, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, హెచ్‌డీపీపీ కార్యదర్శి సోమయాజులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డా.ఆకెళ్ల విభీషణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు తరలింపు

కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ఎంపీపీ లత అన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి ఆపరేషన్లకు ఎంపికైన 60మందిలో 40మందికి తొలివిడత ఆపరేషన్లు పూర్తి చేశారు. మిగిలిన 20మందిని గురువారం ఆపరేషన్ల నిమిత్తం జానకి నటరాజన్ ఆస్పత్రికి తరలించారు. ఆపరేషన్లకు వెళ్లేవారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కత్తెరపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు తాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజి, ఉప సర్పంచ్ శేషాద్రి, లోకనాధనాయుడు, మణి, ధనశేఖర్ వర్మ పాల్గొన్నారు.

పథకాలపై అవగాహనకే వికసిత్ భారత్

పెనుమూరు(కార్వేటినగరం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడానికే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నీలకంఠేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కామచిన్నయ్యపల్లె, తిరివిరెడ్డిపల్లెలో వికసిత్ భారత్ నిర్వహించారు. ఎంపీడీఓతోపాటు సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నాగరాజు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచితంగా కొన్ని రకాల బ్యాంకుల ద్వారా బీమా సౌకర్యాలు కల్పిస్తున్నాయని, వాటిలో ప్రధాన మంత్రి జనధన్ యోజన ద్వారా 18 నుంచి 60 ఏళ్ల వారు జీరో బ్యాలెన్స్‌తో ఖాతా ప్రారంభించవచ్చన్నారు. ఈ ఖాతాదా రులకు రూ.లక్ష బీమా సౌకర్యం కల్పించనున్నట్టు చెప్పారు. అంతే కాకుండా 6 నెలల వరకు లావాదేవీలు నెరపిన ఖాతాదారులకు రూపే కార్డు ద్వారా పది వేల రూపాయలు తక్కువ వడ్డీతో రుణం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాణిశ్రీ, ఎంపీటీసీ సుజాత, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేంద్ర, మండల అధ్యక్షుడు వాసుదేవ నాయుడు, మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, ఏపీఎం హరికృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ మహేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ రంగనాథరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నిర్మల, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికీ వైద్యం





గుడిపాల: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్య, ఐరాల: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత, యాదమరి: మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

ఐరాల: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలన్నదే ఫ్యామిలీ డాక్టర్ లక్ష్యమని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత తెలిపారు. మండలంలోని నాగంవాండ్లపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో డాక్టర్ 90 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ జీవకళ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గుడిపాల: వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సంధ్య అన్నారు. మండలంలోని 189 కొత్తపల్లెలో గురువారం 104 ఆధ్వర్యంలో వైద్యసేవలను ఆమె అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి గ్రామంలో వైద్యసేవలను అందిస్తున్నామని, మంచానికి పరిమితమైన రోగుల ఇంటి వద్దకే వెళ్తున్నామని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ప్రభుత్వం వైద్య రంగంలో పెనుమార్పులు తీసుకువచ్చామని చెప్పారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయ, చంద్ర, అనిత, అనురాధ, ఎలవతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ తెలిపారు. మండలంలోని కీనాటంపల్లె ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం వైద్యులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉచితంగా రక్తపరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం గ్రామీణ ప్రజలకు వైద్యులు సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఈ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 104 వాహనం ద్వారా నేరుగా రోగుల ఇంటి వద్ద ఎంబీబీఎస్ వైద్యులచే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

ఇంధన పరిరక్షణపై అవగాహన

సోమల: ఇంధన వనరుల పరిరక్షణపై నంజంపేట జెడ్పీ హైస్కూలు విద్యార్థులకు ట్రాన్స్‌కో ఏఈ మహేశ్వరరెడ్డి అవగాహన కల్పించారు. విద్యుత్ దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. హెచ్‌ఎం కుసుమాంబ మాట్లాడుతూ..వనరులను దుర్వినియోగం చేయకుండా ఉండటం ప్రతిఒక్కరి బాధ్యత అని చెప్పారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తాం

చౌడేపల్లె: ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఈఆర్వో ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న దరఖాస్తులను గురువారం పరిశీలించి ఆమోదించారు. పుంగనూరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 2,3,4 వ తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఓటు హక్కు కోసం, చిరునామా మార్పులు–చేర్పులు, మృతి చెందిన వారి పేర్ల తొలగింపుల కోసం దరఖాస్తులు స్వీకరించామన్నారు. మొత్తం 9,655 దరఖాస్తులు వచ్చాయని, వాటిని బీఎల్‌ఓల పర్యవేక్షణలో పరిశీలించి అర్హత ఉన్నవారికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. అలాగే ఫారం7,8 లను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించిన అనంతరం మార్పులు–చేర్పులతో పాటు తొలగింపులు చేస్తామన్నారు. ఈ క్యాంపుల్లో ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకుని 9వ తేదీలోపు కార్యాలయంలో సమర్పించిన వారికి జనవరి 5వ తేదీన రూపొందించనున్న తుది ఓటర్ల జాబితాలో వివరాలు అప్‌డేట్ అవుతాయన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు, వసతులపై చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరాజు, ఎంపీడీఓ సుధాకర్ పాల్గొన్నారు.


ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో పాల్గొన్న క్రీడాకారులు

ఆడుదాం ఆంధ్ర ప్రాక్టీస్ మ్యాచ్‌ల నిర్వహణ

చిత్తూరు కలెక్టరేట్: ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా ముందస్తు ప్రాక్టీస్ మ్యాచ్‌లను గురువారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. పాల్గొన్న క్రీడాకారులకు డీఎస్‌డీఓ బాలాజీ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురళి, పీడీలు, పీఈటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

కార్వేటినగరం: తపాల శాఖలో గ్రామీణ పోస్టుమాస్టర్‌గా లోకనాథరెడ్డి 35 ఏళ్లపాటు ఎనలేని సేవలు అందించారని తపాలశాఖ పుత్తూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ నరసింహ ప్రసాద్ ప్రస్తుతించారు. గురువారం లోకనాథరెడ్డి ఉద్యోగ విరమణ పురస్కరించుకుని వీడ్కోలు సన్మానం చేశారు. ఇన్నేళ్లు అంకిత భావంతో విధులు నిర్వర్తించారన్నారు. ఎస్‌ఓ ఓబుల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం లోకనాధరెడ్డి, ఆయన సతీమణి దేవకి తపాలా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తపాలశాఖ సిబ్బంది హరినాథరెడ్డి, మురళి, మనోహర్‌రెడ్డి, వాణి, కిరణ్‌కుమారి, మధు, రాహుల్, గణపతి, కుప్పయ్య, గిరి, భాస్కర్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్బీకేలతో మెరుగైన సేవలు

పాలసముద్రం : రైతు భరోసా కేంద్రాలతో రైతాంగానికి మెరుగైన సేవలు అందిస్తున్నామని సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పాలసముద్రం రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎస్.శివప్రకాష్ రాజుతో కలిసి ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఆర్బీకేల్లో కియాస్కలలో రైతులే స్వయంగా విత్తనాలు, ఎరువులు ఆర్డర్ చేసుకోవచ్చన్నారు. అలాగే వాతావరణ సమాచారం, వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ధరలు కూడా వీటి ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అనంతరం శుక్రవారం జేసీ నిర్వహించనున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశ ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు.